ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 22-10.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

2. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలు, పరిశోధనల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని భట్టి విక్రమార్క కోరారు.

3. రాష్ట్రంలో ప్రతి 30 కిలో మీటర్లకు ఒక రక్త మార్పిడి కేంద్రాన్ని, 80 ట్రామా కేర్ సంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.

4. వృత్తి విద్యా కళాశాలలకు ఫీజ్ రియంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించకపోతే తమ పార్టీ సచివాలయాన్ని ముట్టడిస్తుందని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**CM-OSMANIA:**

ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈరోజు ఆసుపత్రి నిర్మాణ పనుల ప్రగతిపై సమీక్షా

సమావేశం నిర్వహించారు. వందేళ్ల వరకు ప్రజల ఆరోగ్య సౌకర్యాలు అందేలా ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యాధునిక వైద్య పరికరాలు నెలకొల్పాలని, ప్రయోగశాలలకు, వార్డులకు తగినంత స్థలం లభ్యత భవనంలో ఉండాలన్నారు. చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్మాణ సమయంలోనే ఆసుపత్రి చుట్టు తగిన రహదారులను కూడా నిర్మించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రాజెక్ట్ పనులు సరైన విధంగా సకాలంలో పూర్తి చేసేందుకు తక్షణం వైద్య ఆరోగ్యం, పోలీస్, జీహెచ్ఎంసీ, రహదారులు, భవనాలు, విద్యుత్ శాఖ అధికారులతో ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు.

**PN**

**GURUKULS:**

మహాత్మా జ్యోతిబా పూలే గురుకులాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. గురుకుల సిబ్బంది, కార్యదర్శులు, అదనపు కార్యదర్శులు, ప్రిన్సిపాళ్లతో ఆయన ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గురుకులాల్లో ఇటీవలి కాలంలో చోటు చేసుకున్న ఘటనల పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఇటువంటివి సహించబోమని హెచ్చరించారు. గురుకులాల్లో క్రమశిక్షణ, పారిశుధ్యం, భద్రతా విషయాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభాకర్ సూచించారు.

**PN**

**CHECK POST:**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రవాణా శాఖ చెక్ పోస్టులను జీవో 58 ని అనుసరించి వెంటనే మూసివేయాలని ఆ శాఖ కోరింది. చెక్ పోస్టుల వద్ద కార్యకలాపాలు నిలిపివేయాలని, డిటిసిలు, జిల్లా రవాణా అధికారులను ఆదేశించింది. చెక్ పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన అన్ని బోర్డులు, బారికెడ్లు తొలగించాలని, ఆన్ లైన్ ద్వారా లభించే కొత్త సైన్ బోర్డులను ఏర్పాటు

చేయాలని కోరింది. చెక్ పోస్టుల సిబ్బందిని డిటిసి కార్యాలయాలకు తరలించాలని, ఈ ప్రక్రియను వీడియో రికార్డు చేసి, నివేదికతో పాటు కమిషనర్ కు అందజేయాలని సూచించింది.

**PN**

**<u>జూపల్లి</u>**

వచ్చే నెల 1 నుండి 30 వరకు గ్రామాల వారీగా భూ సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని పర్యాటక, సాంస్కృతిక శాఖల, మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లో భూ భారతి రైతు సదస్సులు రెవిన్యూ అంశాలపై ఆర్డీవోలు తహసిల్దార్లతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేందుకే భూ భారతి చట్టాన్ని అమలులోకి తెచ్చామని, అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**CABINET:**

రాష్ట్ర మంత్రి మండలి సమావేశం రేపు సచివాలయంలో జరుగుతుంది. చర్చనీయాంశాలను ఆంగ్ల, తెలుగు భాషల్లో సాధారణ పరిపాలన శాఖకు అందజేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వివిధ శాఖల అధికారులను కోరారు. మంత్రి మండలి సమావేశం దృష్ట్యా సీనియర్ అధికారులు అందుబాటులో ఉండాలని కూడా ఆదేశించారు.

**PN**

**BHATTI:**

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కాలం నుంచే హైదరాబాద్ నగరం వైజ్ఞానిక, ఆవిష్కరణలకు కేంద్రంగా ఉన్నదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో ఈరోజు జరిగిన బయో ఇన్ స్పైర్డ్ ఫ్రాంటియర్స్ 2025 అంతర్జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ స్థాయి సిస్టమ్ డిజైన్ కు కూడా ప్రస్తుతం తెలంగాణ

కేంద్రంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేయాలని భట్టి విక్రమార్క అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు, ఆవిష్కర్తలను ఆహ్వానించారు.

**PN**

**TRIBUTES:**

గిరిజన యోధుడు కొమురమ్ భీమ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కొమురమ్ భీమ్ గిరిజనులకు ఆరాధ్యుడని, వారి హక్కులు, ఆత్మ గౌరవం కోసం భీమ్ చేసిన పోరాటం తరతరాలకు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి సామాజిక మాధ్యమం **X** లో పేర్కొన్నారు. పిసిసి అధ్యక్షుడు తమ సందేశంలో భీమ్ జల్, జంగల్, జమీన్ నినాదంతో గిరిజనుల హక్కుల కోసం పోరాటం చేసిన మహా యోధుడని అభివర్ణించారు.

**X**

**CAMP:**

సంగారెడ్డిలో ఈరోజు పోలీసు సిబ్బంది కుటుంబాల కోసం సమగ్ర ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, MNJ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 13 రకాలైన వైద్య నిపుణులు పాల్గొన్నారు. ప్రతి 30 కిలో మీటర్లకు ఒక డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారిని తక్షణం కాపాడేందుకు 80 విపత్తు సహాయ కేంద్రాలను చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

**PTC, SR**

**DAMODAR:**

ఇలా ఉండగా, బస్తీ దవాఖానాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు చేసిన విమర్శలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఖండించారు. రోజు బస్తీ దవాఖానాల్లో సుమారు 45 వేల మందికి పైగా వైద్య సేవలు అందుతున్నాయని అంటూ... రాజకీయ లబ్ది కోసం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం తగదని అన్నారు. బస్తీ

దవాఖానాల్లో వ్యాధి నిర్ధారణ కేంద్రాల ద్వారా 134 రకాల పరీక్షలు చేస్తున్నారని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని మంత్రి దామోదర్ వివరించారు.

**MIDDAY**

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వైద్యాధికారులకు కోరారు. జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొత్తగా నియామకం అయిన వైద్యాధికారులకు నియామక పత్రాలను మంత్రి ఈ రోజు సూర్యాపేటలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... వైద్యసేవలను ప్రజలకు మరింత దగ్గర చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖపై అధిక నిధులు ఖర్చు చేస్తున్నాయని అన్నారు. అన్ని మతాలు , వర్గాలు గౌరవించే పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న వారంతా సేవే పరమావధిగా భావించాలని సూచించారు.

PTC, నల్గొండ

**RAMCHANDAR:**

వృత్తి విద్యా కళాశాలలకు ఫీజ్ రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించకపోతే తమ పార్టీ సచివాలయాన్ని ముట్టడిస్తుందని బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈరోజు జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొన్నారు. ఫీజ్ రియంబర్స్ మెంట్ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే తమ పార్టీ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తుందని, మంత్రులను సైతం అడ్డుకుంటామని తెలిపారు. 5 వందల కోట్ల రూపాయలు ప్రతి నెలా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేరలేదని, పైపెచ్చు బకాయిలు అడిగినందుకు కళాశాలలపై విజిలెన్స్ దాడులు చేయిస్తున్నారని రామచందర్ రావు ఆరోపించారు.

**PTC, HYD**

**కడియం శ్రీహరి**

అశ్వరావుపల్లి కుడి కాలువ ద్వారా రెండు పంటలకు సాగు నీరు అందిస్తున్నామని స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం ఖిలాషపూర్ , మంగలి బండ తండా , జాఫర్ గూడెం , పెల్లి గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఈరోజు ప్రారంభించారు. తమ నియోజకవర్గంలో గడిచిన 2 ఏళ్లలో 1 ,400 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

పిటిసి, జనగాం

**హరీష్ రావు**

సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్ రావు ఈరోజు మక్కల కొనుగోలు కేంద్రా న్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల మక్కల రైతులు మద్దతు ధర కంటే తక్కువకు దళారులకు అమ్ముకోవడం జరిగిందని ఈ సందర్భంగా విమర్శించారు.

పిటిసి, సిద్దిపేట



**RAMCHANDER:** State BJP President N Ramchander Rao today warned the Congress government that the party would lay siege to the Secretariat if it failed to clear fee reimbursement arrears to professional colleges. Addressing election rallies in Jubilee Hills Assembly constituency, Ramchander Rao said the BJP, along with college managements and students, would besiege the Secretariat and prevent ministers from moving freely. He accused the Revanth Reddy-led government of betraying students and educational institutions by not fulfilling its promises. He recalled that the government assured that 500 crore rupees would be released every month towards fee reimbursement arrears, but even after issuing tokens repeatedly, the dues remain unpaid. The BJP chief alleged that the administration was resorting to "vigilance raids" to intimidate colleges demanding payment of arrears and added it is playing with future of students and the managements of private institutions. PTC/HYD 13

**CABINET:** The Telangana Cabinet will be held tomorrow at Dr. B.R. Ambedkar Telangana Secretariat in Hyderabad. Chief Secretary Ramakrishna Rao informed all Special Chief Secretaries, Principal Secretaries, and Secretaries to send agenda items duly approved in circulation for consideration of the Council of Ministers

along with Telugu translations to the General Administration (Cabinet) Department. The Chief Secretary also instructed all senior officials to remain available at the headquarters during the Cabinet meeting. PN 7

**CHECK-POSTS:** The Telangana Transport Department has ordered the immediate closure of all its check posts across the State through Government Order (GO) No. 58. In a memo issued by the Transport Commissioner's office today, all Deputy Transport Commissioners (DTCs) and District Transport Officers (DTOs) were directed to cease operations at check posts with immediate effect. The officers have been instructed to remove all boards, barricades, and physical barriers at the check posts, and to display new signboards availability of online services. The memo stated all personnel stationed at the check posts are to be redeployed to their respective DTC offices and the entire removal process must be video recorded and submitted along with a compliance report. PN 10



**CM-OSMANIA:** Chief Minister Revanth Reddy has directed officials to complete the construction of the new Osmania General Hospital within two years. The Chief Minister held a review meeting today to assess the progress and planning of the hospital's construction. He instructed officials to ensure a new facility is built with modern infrastructure and equipped to meet healthcare needs for the next 100 years. Revanth Reddy emphasised the need for state-of-the-art medical equipment and directed engineering officials to allocate sufficient space for laboratories, wards, and support facilities required for their installation. He also instructed that the construction of approach roads around hospital be carried out simultaneously to avoid inconvenience to residents in the surrounding areas. To expedite the project, the Chief Minister ordered the immediate formation of a coordination committee comprising officials from the Medical and Health, Police, GHMC, Roads & Buildings (R&B), and Electricity Departments, an official statement said. PN 13

**DAMODAR:** A day after BRS Working President Taraka Rama Rao made critical remarks on the Congress government neglecting Basti Dawakhanas, Telangana Health minister Damodar Raja Narasimha gave a counter today. The minister said more than 45,000 patients were treated daily in Basti Dawakhanas, and criticized opposition party for indulging in mudslinging for political gain. He said that all types of medicines are available, and that they were conducting 134 types of tests through diagnostic hubs in Basti Dawakhanas. Due to improved medical services in the Basti Dawakhanas, patients rush at Osmania General Hospital and the Gandhi General Hospital were reduced considerably he added. MIDDAY 9

**WEATHER:** Heavy rainfall is likely to occur at isolated places in Vikarabad, Sangareddy, Medak, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy,

Narayanpet, Jogulamba Gadwal districts of Telangana during the next 24 hours. The Meteorological Centre said in its daily weather report that the same situation is likely to prevail in Vikarabad, Sangareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet, Jogulamba Gadwal districts of the State tomorrow also. Rain occurred at a few places over Telangana during the last 24 hours, the report added. PN 8



**CAMP:** A comprehensive health camp for families of police personnel was organised in Sangareddy district today. State Health Minister Damodar Raja Narsimha inaugurated the camp. Doctors from 13 medical specialties are part of the camp - organised by the Sangareddy Police in collaboration with Indian Medical Association (IMA) and MNJ Institute of Oncology and Regional Cancer Centre. Speaking on the occasion, State Health Minister Damodar Raja Narsimha said the Government would set up a dialysis centre for every 30 kilometres. To attend patients within the golden hour, accident spots would be identified and 80 trauma care centres would be established. He reiterated that chemotherapy is being offered at cancer day care centres set up in all districts. PTC/SR 10

**GURUKULS:** State BC Welfare Minister Ponnam Prabhakar today warned that strict action would be taken for negligence in Mahatma Jyotirao Phule Gurukul schools. The Minister held a video conference with officials, including Gurukul secretaries, additional secretaries, archivists, and principals, to review the functioning of Mahatma Jyotirao Phule Gurukul Schools across the State. Addressing the meeting, the Minister expressed serious concern over recent incidents in Gurukuls and made it clear that any negligence or lapse in duty would attract strict action. He stressed that maintaining discipline, hygiene, and safety in schools should be given top priority. He emphasised that principals must personally supervise day-to-day operations and ensure 100 per cent academic results, an official statement said. PN 11

**TRIBUTES:** Chief Minister Revanth Reddy and TPCC President and MLC Mahesh Kumar Goud paid rich tributes to tribal leader and freedom fighter Komuram Bheem on his birth anniversary today. In a Social media post on X, Chief Minister Revanth Reddy hailed Komuram Bheem as the idol of the tribals who inspired generations to fight for their existence and self-respect. He recalled Bheem’s valiant struggle against oppression and his lasting contribution to the cause of tribal rights. In a message, TPCC President Mahesh Kumar Goud paid homage, describing Bheem as a great warrior who fought for the rights of the tribals, raised slogans for “Jal, Jangal, Zameen” (water, forest, and land), and sacrificed his life for their empowerment. X 10